## క్లుప్తంగా

### నేడు చిన్నకిట్టాలపాడులో గడపగడపకు మన ప్రభుత్వం

సారవకోట: మండలంలోని చిన్నకిట్టాలపాడు సచివాలయ పరిధిలో బుధవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ నిర్వహించనున్నారు.ఈ మేరకు ఎంపీడీఓ రాంబాబు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు హాజరుకావాలని కోరారు.

### వైఎస్సార్ బీమా తక్షణసాయం అందజేత

బూర్జ: మండలంలోని లక్కుపురం గ్రామానికి చెందిన చిన్ని నీలవేణి సోమవారం అనారోగ్యంతో మృతి చెందారు. వైఎస్సార్ బీమా తక్షణసాయం కింద రూ.10 వేలను మృతురాలి కుటుంబ సభ్యులకు స్థానిక సర్పంచ్ వియ్యపు విజయలక్ష్మి మంగళవారం అందజేశారు. మాజీ సర్పంచ్, వియ్యపు కృష్ణమూర్తి, సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ డి.రాజశేఖర్, గ్రామస్తులు ఉన్నారు.

### వైఎస్సార్‌సీపీ మండల ప్రధాన కార్యదర్శులు వీరే..

ఆమదాలవలస రూరల్: ఆమదాలవలస నియోజకవర్గంలోని నాలుగు మండలాలతో పాటు మున్సిపాల్టీకి వైఎస్సార్‌సీపీ అధ్యక్షులను సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు నియమించారు. ఈ మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి ఆదేశాలు జారీ అయ్యాయి. ఆమదాలవలస మండలం ప్రధాన కార్యదర్శులుగా నక్క కన్నబాబు, సోమరాజు మాణిక్యరావు, ఆమదాలవలస మున్సిపాల్టీ ప్రధాన కార్యదర్శులుగా పొదిలాపు రాజేశ్వరి, బొడ్డేపల్లి రాజు, బూర్జ మండలం ప్రధాన కార్యదర్శులుగా బొడ్డేపల్లి నాగరాజు, లసాయి వెంకటరావు, పొందూరు మండలం ప్రధాన కార్యదర్శులుగా కొంచాడ గిరిబాబు, అనకాపల్లి సరస్వతి, సరుబుజ్జిలి మండలం: ప్రధాన కార్యదర్శులుగా సురవరపు సింహాచలం, అల్లు శ్రీనివాసరావును నియమించారు.


### సచివాలయ అద్దాల ధ్వంసంపై ఫిర్యాదు



పగిలిన అద్దాలు

జలుమూరు: పాగోడు సచివాలయం అద్దాలు ధ్వంసం చేయడంపై మంగళవారం పోలీసులకు ఫిర్యాదు అందింది. ఎస్‌ఐ పి.పారినాయుడు, పంచాయతీ కార్యదర్శి లక్ష్మణరావు తెలిపిన వివరాల మేరకు.. నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్నవారిలో కొంతమంది మద్యం సేవించి అద్దాలు పగలు గొట్టారా.. లేక రాజకీయ కోణంలో ఉద్దేశపూర్వకంగా ధ్వంసం చేశారా అన్నది పూర్తిస్థాయిలో విచారణ చేస్తున్నట్లు తెలిపారు. దీనిపై సర్పంచ్ దామ మన్మధరావు మాట్లాడుతూ గత రెండేళ్ల క్రితం నాడు–నేడు నిధులు రూ.1.30 కోట్లతో వేసిన శిలాఫలకం, ఇప్పుడు సచివాలయ అద్దాలు పగలు కొట్టారన్నారు. ప్రభుత్వ ఆస్తులు ఇలా ధ్వంసం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుని, గ్రామంలో మరోసారి ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడాలన్నారు.

### మృతుల కుటుంబాలకు పరామర్శ



కొండాల కుటుంబాన్ని పరామర్శిస్తున్న కృష్ణచైతన్య, నాయకులు

సారవకోట: మండలంలో ఇటీవల మృతి చెందిన పలు కుటుంబాలను పోలాకి జెడ్పీటీసీ సభ్యుడు ధర్మాన కృష్ణచైతన్య మంగళవారం పరామర్శించారు. మండలంలోని చిన్నగుజ్జువాడ గ్రామానికి చెందిన పీఏసీఎస్ మాజీ చైర్మన్ కొండాల దేవేంద్ర, ముదిలి కొత్తూరు గ్రామానికి చెందిన కర్ణం లలిత కుటుంబ సభ్యులను పరామర్శించి తమ సంతాపాన్ని తెలియజేశారు. సర్పంచ్‌లు కొండాల బాబూరావు, ఇసై షణ్ముఖరావు, కోరుకొండ శంకర బాబు, లైవ్‌స్టాక్ డవలప్‌మెంట్ అసోసియేషన్ అధ్యక్షుడు నక్క తులసీదాస్, వైఎస్సార్‌సీపీ నాయకుడు కొండాల రాజు తదితరులున్నారు.

### మత్స్యావతారంలో గోవిందుడు



పూజలు అందుకుంటున్న వెంకటేశ్వరస్వామి

సారవకోట: మండలంలోని చీడిపూడి కల్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామివారి మూల విరాట్‌ను మంగళవారం మత్స్యావతారంలో అలంకరించారు. ఆలయంలో జరుగుతున్న ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా స్వామి వారికి ప్రత్యేక, విశేష పూజలు నిర్వహించినట్లు అర్చకులు రామానుజాచార్యులు తెలిపారు.

# పేదలకు ఆరోగ్య భరోసా..

ప్రజలందరి ఆరోగ్య బాధ్యతను వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పూర్తిగా తీసుకుందని పలువురు ప్రజాప్రతినిధులు అన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష (రెండో విడత) కార్యక్రమాన్ని సచివాలయాల పరిధిలో మంగళవారం ప్రారంభించారు. పేదలకు మెరుగైన వైద్యం అందించాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రజాప్రతినిధులు, అధికారులు, వైఎస్సార్‌సీపీ నాయకులు తెలిపారు. ఆరోగ్య, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



నరసన్నపేట: సత్యవరంలో బీపీ తనిఖీ చేయించుకుంటున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్



కొత్తూరు: కొత్తపొనుటూరులో వైద్యులతో మాట్లాడుతున్న పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి



ఆమదాలవలస రూరల్: కలివరంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న తొగరాం సర్పంచ్ తమ్మినేని వాణిశ్రీ



బూర్జ: తోటవాడలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరానికి వచ్చిన ప్రజలు



సరుబుజ్జిలి: షళంత్రిలో ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు



పొందూరు: కనిమెట్టలో ఆరోగ్య సురక్ష శిబిరాన్ని పరిశీలిస్తున్న గ్రామ, వార్డు సచివాలయాల జిల్లా నోడల్ అధికారి వాసుదేవరావు

## సచివాలయ వ్యవస్థతో గ్రామస్వరాజ్యం

- స్పీకర్ తమ్మినేని సీతారాం



గ్రామ సచివాలయాన్ని ప్రారంభిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

ఆమదాలవలస రూరల్: సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి గ్రామ సచివాలయాల వ్యవస్థ తీసుకువచ్చి గ్రామస్వరాజ్యం కల్పించారని శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. బెలమాం గ్రామంలో గ్రామ సచివాలయ నూతన భవనాన్ని మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించాలనే భావనతో గ్రామ సచివాలయం, రైతు భరోసా, ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కణుగుల కిశోర్, వైఎస్సార్‌సీపీ నాయకులు బెండి గాంధీ, సీపాన మల్లేశ్వరరావు, పంచాది పాపారావు, ఎంపీడీఓ ఎస్.వాసుదేవరావు, ఈఓపీఆర్డీ గోవిందరావు, పంచాయతీ కార్యదర్శి దమయంతి, సచివాలయ సిబ్బంది, గ్రామ వలంటీర్లు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా క్రీడా పోటీలు



ఆమదాలవలస రూరల్: క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న తమ్మినేని చిరంజీవినాగ్



ఎల్.ఎన్.పేట: కబడ్డీ విజేతలతో సచివాలయ సిబ్బంది, ఉపాధ్యాయులు

ఆమదాలవలస రూరల్: యువతలో క్రీడాస్ఫూర్తి పెంచేలా ప్రభుత్వం ఆడుదాం–ఆంధ్రా క్రీడా పోటీలను నిర్వహిస్తోందని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవి నాగ్ అన్నారు. మండలంలో తొగరాం గ్రామ సచివాలయం పరిధిలో క్రీడాపోటీలను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం క్రీడాభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. గ్రామీణ క్రీడాకారులలో నైపుణ్యాన్ని వెలికితీసేందుకు ఈ పోటీలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఎంపీడీఓ ఎస్.వాసుదేవరావు, ఈఓపీఆర్డీ డి.గోవిందరావు, సచివాలయ సిబ్బంది, గ్రామ వలంటీర్లు పాల్గొన్నారు.

**కబడ్డీ విజేత శ్యామలాపురం..**

ఎల్.ఎన్.పేట: ఆడుదాం–ఆంధ్రా క్రీడా పోటీలను మండలంలోని కరకవలస గ్రామ సచివాలయం పరిధిలో శ్యామలాపురం పునరావాస కాలనీలోని క్రీడా ప్రాంగణంలో కబడ్డీ పోటీలను నిర్వహించినట్లు పాఠశాల పీడీ డి.యశోద తెలిపారు. మంగళవారం జరిగిన ఈ పోటీల్లో శ్యామలాపురం వంశధార పునరావాస కాలనీ జట్టు విజేతలుగా నిలిచిందన్నారు. మండల స్థాయిలో జరిగే పోటీల్లో వీరు పాల్గొంటారన్నారు. పాఠశాల హెచ్‌ఎం పి.రామారావు పర్యవేక్షించారు.

## ఆత్మీయ కలయిక..



నాయీబ్రాహ్మణ సంఘం సభ్యులు

ఎల్.ఎన్.పేట: నాయీబ్రాహ్మణ సంక్షేమానికి ప్రాధాన్యం ఇవ్వటం జరుగుతుందని సంఘం ఎల్.ఎన్.పేట మండల శాఖ అధ్యక్షుడు మల్లేటి సోమేశ్వరరావు అన్నారు. సంఘం సభ్యులు మంగళవారం నిర్వహించుకున్న ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ప్రభుత్వం నాయీబ్రాహ్మణల కోసం మంజూరు చేస్తున్న సంక్షేమ పథకాలు అందరికీ అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు. పథకాలు అందుకోవటంలో ఎవరికైనా ఇబ్బందులు ఉంటే సంఘం దృష్టికి తీసుకురావాలని సూచించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు దృష్టికి తీసుకునివెళ్లి వాటిని పరిష్కరిస్తామన్నారు. సంఘం మండల శాఖ ఉపాధ్యక్షుడు కళ్లేపల్లి భాస్కరరావు, కార్యదర్శి అచంటి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న అధికారులు

ఎల్.ఎన్.పేట: ప్రకృతి వ్యవసాయ సాగు పద్ధతులతో రైతులకు మేలు జరుగుతుందని జెడ్పీటీసీ కిలారి త్రినాథులు, ఎంపీడీఓ ఆర్.కాశీప్రసాద్ అన్నారు. మండలంలోని యంబరాం గ్రామంలో ప్రకృతి వ్యవసాయ సాగు పద్ధతుల ద్వారా కూరగాయల సాగుపై రైతులకు మంగళవారం అవగాహన కలిగించారు. రైతులు తమకు ఉన్న పొలంలో తక్కువ విస్తీర్ణంలో ఏటీఎం పద్ధతి ద్వారా కూరగాయల పంటలు పండించాలని పిలుపునిచ్చారు. సేంద్రియ సాగు పద్ధతుల్లో పండించిన పంట దిగుబడులకు మార్కెట్‌లో మంచి గిరాకీ ఉంటుందన్నారు. సర్పంచ్ వెలమల గోవిందరావు, ప్రకృతి వ్యవసాయం మండల మెంటార్ ఎం.పద్మావతి పాల్గొన్నారు.

### నేడు స్పీకర్ పర్యటన

సరుబుజ్జిలి: మండలంలోని పాలవలస సచివాలయం పరిధిలో బుధవారం శాసన సభస్పీకర్ తమ్మినేని సీతారాం ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ మేరకు ఆమదాలవలసలోని స్పీకర్ క్యాంప్ కార్యాలయం నుంచి మంగళవారం ప్రకటన విడుదల చేశారు. అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరుకావాలని కోరారు.

### వైభవంగా దుర్గాభవాని అమ్మవారి తిరువీధి



అమ్మవారి తిరువీధిలో పాల్గొన్న భవానీ భక్తులు

సరుబుజ్జిలి: మండలంలోని పురుషోత్తపురం గ్రామంలో దుర్గాభవానీ అమ్మవారి తిరువీధిని మంగళవారం భవానీ భక్తుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భవానీ భక్తుల ఇరుముడిధారణ కార్యక్రమానికి ముందుగా భవానీ మాత తిరువీధి నిర్వహించడం ఆనవాయితీ. ముందుగా అమ్మవారికి పూజలు నిర్వహించి, గ్రామ పురవీధుల్లో తిరువీధి కార్యక్రమం చేపట్టారు. మహిళలు అమ్మవారికి ఘటాలతో ఎదురేగి ముగ్గులు చెల్లించారు.

### ఆరు మద్యం సీసాలు స్వాధీనం

పాతపట్నం: స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో ఉన్న సరిహద్దు చెక్కు పోస్ట్ వద్ద ఎస్‌ఐ మహమ్మద్ యాసిన్ ఆధ్వర్యంలో మంగళవారం తనిఖీలు నిర్వహించారు. రంకిణి గ్రామానికి చెందిన యువకుడు పర్లాకిమిడి మీదుగా ద్విచక్రవాహనంపై ఆరు బీరు బ్యాటిళ్లను తీసుకువస్తుండగా స్వాధీనం చేసుకున్నారు. ద్విచక్ర వాహనం సీజ్ చేసి, కేసు నమోదు చేశామని ఎస్‌ఐ తెలిపారు. ఈ తనిఖీల్లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

### నరసన్నపేట అభివృద్ధికి సహకరించాలి



మాట్లాడుతున్న ఈఓపీఆర్డీ రామకృష్ణారావు

నరసన్నపేట: స్థానిక పంచాయతీ అభివృద్ధికి ప్రజలు సహకరించాలని, ఇంటి పన్ను, కుళాయి పన్నులు సక్రమంగా చెల్లించాలని ఈఓపీఆర్డీ రామకృష్ణారావు అన్నారు. నరసన్నపేట మేజర్ పంచాయతీ గ్రామ సభను సర్పంచ్ బూరల్లి శంకర్ అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీలో ఖర్చులు కంటే ఆదాయం తక్కువగా ఉందని, దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రతిఒక్కరూ బాధ్యతగా ఇంటి పన్ను చెల్లించాలని కోరారు. ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని, దాని ప్రకారం పంచాయతీ అభివృద్ధికి దోహదపడాలని సూచించారు. గ్రామ సభకు వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు రాకపోవడం పట్ల సర్పంచ్ శంకర్ అసహనం వ్యక్తం చేశారు. వచ్చే గ్రామ సభకు అయినా అధికారులు రావాలని కోరారు. పంచాయతీ ఈఓ చిన్నారావు, వార్డు సభ్యులు గుప్త, బీఎల్ శర్మ, ఇప్పిలి నీలం రాజు, ఎంపీటీసీ డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



నామాల లక్ష్మీపురంలో సంక్షేమ పథకాలను వివరిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

- శాసన సభ స్పీకర్ తమ్మినేని సీతారాం

బూర్జ: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేయడమే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశయమని ఆంధ్రప్రదేశ్ శాసన సభ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. మండలంలోని ఉప్పినివలస గ్రామ సచివాలయం పరిధిలో నామాల లక్ష్మీపురం, సింగన్నపాలెం గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు సంక్షేమ, అభివృద్ధి పథకాలు ప్రజలకు వివరించి కరపత్రాలు అందజేశారు. నామాలలక్ష్మీపురంలో రూ.26 లక్షలతో, సింగన్నపాలెంలో రూ.23 లక్షలతో జల్ జీవన్ మిషన్ ద్వారా ఇంటింటికీ తాగునీటి కుళాయిల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. జెడ్పీటీసీ సభ్యుడు బెజ్జిపురపు రామారావు, మండల ప్రత్యేక ఆహ్వానితుడు కర్నేన నాగేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ మండల కమిటీ అధ్యక్షుడు ఖండాపు గోవిందరావు, వైస్ ఎంపీపీలు బుడుమూరు సూర్యారావు, కరణం కృష్ణమూర్తినాయుడు, పీఏసీఎస్ అధ్యక్షుడు బగాది నారాయణమూర్తి, తహసీల్దార్ ఎస్.రమణారావు, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఇసాయి వెంకటరావు, గుమ్మడి రాంబాబు, డీసీఎంఎస్ డైరెక్టర్ జల్లు బలరాం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## విలేజ్ హెల్త్ క్లినిక్ ప్రారంభం



వైఎస్సార్ విలేజ్ హెల్త్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

కొత్తూరు: ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడమే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. పొనుటూరు గ్రామ సచివాలయం పరిధిలో కొత్తపొనుటూరులో వైఎస్సార్ విలేజ్ హెల్త్ సెంటర్‌ను మంగళవారం ప్రారంభించారు. హెల్త్ సెంటర్ స్థల దాతలు అంధవరపు అప్పాజి నాయుడు, వరహాలమ్మను సర్పంచ్ ఎద్దు చామంతి ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. కురిగాం వైద్యాధికారి సందీప్, ఎంపీడీఓ పావని, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ సారిపల్లి ప్రసాద్ రావు, జిల్లా కార్యదర్శి బూర్లె శ్రీనివాసరావు, జెడ్పీటీసీ సభ్యురాలు కామక భాగ్యవతి, పీఏసీఎస్ చైర్మన్ చింతాడ సూర్యనారాయణ, ఎద్దు సంతోష్ కుమార్, పార్టీ మండల కార్యదర్శి పంకజదాస్, గ్రామ సచివాలయం మండల కన్వీనర్ గండివలస ఆనందరావు, పార్టీ నాయకులు ఎద్దు సంతోష్, వి.సూర్యనారాయణ, సేపాన అశోక్, వనుము లక్ష్మీనారాయణ, రాడ రాజు, సచివాలయ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## టీడీపీ దుష్ప్రచారాన్ని తిప్పికొట్టండి

- నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్
- వైఎస్సార్‌సీపీ మండల శాఖ అధ్యక్ష, ఉపాధ్యక్షులకు సత్కారం



పార్టీ మండల అధ్యక్ష, ఉపాధ్యక్షులను సత్కరిస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

నరసన్నపేట: టీడీపీ దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని వైఎస్సార్‌సీపీ శ్రేణులకు నరసన్నపేట ఎమ్మెల్యే, పార్టీ జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్ పిలుపునిచ్చారు. నరసన్నపేట మండలం పార్టీ కమిటీ అధ్యక్షుడు లుకలాపు రవి, ఉపాధ్యక్షుడు బగ్గు రమణయ్యతో పాటు, జలుమూరు, సారవకోట, పోలాకి మండలాలకు చెందిన అధ్యక్ష, ఉపాధ్యక్షులను సత్యవరం గ్రామంలో మంగళారం సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీకి అనుకూలంగా ప్రజలందరూ ఉన్నారన్నారు. నూతనంగా నియమించిన నాలుగు మండలాల కార్యవర్గాలు పార్టీ మరింత అభివృద్ధే ధ్యేయంగా పనిచేయాలని, వైఎస్ జగన్‌మోహనరెడ్డి మళ్లీ సీఎం అయ్యేంత వరకూ సైనికుల్లా పనిచేయాలన్నారు. పార్టీ అన్ని విధాలుగా కార్యకర్తలకు, నాయకులకు అండగా ఉంటుందని స్పష్టంచేశారు. ఎంపీపీ ఆరంగి మురళి, జెడ్పీటీసీ సభ్యురాలు చింతు అన్నపూర్ణ, నరసన్నపేట సర్పంచ్ బూరల్లి శంకర్, పార్టీ నాయకులు రాజాపు అప్పన్న, కేసీహెచ్‌బీ గుప్త, సురంగి నర్సింగరావు, వార్డు సభ్యులు ఇప్పిలి నీలంరాజు, సీర లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమానికి అధిక ప్రాధాన్యం

- ఎమ్మెల్యే రెడ్డి శాంతి



ఏబీ రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

ఎల్.ఎన్.పేట: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన తరువాత రాష్ట్ర అభివృద్ధికి, అన్ని వర్గాల వారి సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇచ్చారని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. మండలంలోని కోవిలాం కాలనీ వద్ద అలికాం–బత్తిలి (ఏబీ) రోడ్డు పనులకు మంగళవారం శంకుస్థాపన చేశారు. బొర్రంపేట నుంచి స్కాట్‌పేట వరకు ఏబీ రోడ్డులో 6 కిలో మీటర్లు అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం రూ.2.04 కోట్ల నిధులు మంజూరు చేసిందన్నారు. రోడ్డు పనులు వెంటనే ప్రారంభించాలని ఆర్‌అండ్‌బీ అధికారులకు సూచించారు. ఇప్పటికే అనేక గ్రామాలకు చెందిన రోడ్లు అభివృద్ధి చేయటం జరిగిందన్నారు. పాదయాత్ర సందర్భంగా అన్నివర్గాల వారి కష్టాలను తెలుసుకున్న సీఎం జగనన్న అధికారం చేపట్టిన తరువాత ఆయా వర్గాలవారిని ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు నవరత్నాల పథకాలను అమలు చేశారని గుర్తు చేశారు. ఆర్అండ్‌బీ డీఈ సాగర్, జేఈ కిరణ్‌కుమార్, ఎల్.ఎన్.పేట, హిరమండలం పీఏసీఎస్ అధ్యక్షులు కొల్ల కృష్ణ, ఎ.వి.సురేష్, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పెనుమజ్జి విష్ణుమూర్తి, పార్టీ నాయకులు రెడ్డి రామారావు, శిమ్మ సాంబశివరావు, ముగడ దివాకర్, ఈగల చిన్నారావు, రెడ్డి సీతారాం, ముద్దాడ లక్ష్మణరావు, కొల్ల లక్ష్మునాయుడు, లోచర్ల మల్లేశ్వరావు, బలగ గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

## 5న జాబ్‌మేళా..



జాబ్‌మేళా బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న ధర్మాన కృష్ణచైతన్య, తదితరులు

నరసన్నపేట: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ నెల 5వ తేదీన నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ సూచనల మేరకు స్కిల్‌డవలప్‌మెంట్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నామని, నిరుద్యోగ యువతీయువకులు సద్వినియోగం చేసుకోవాలని పోలాకి జెడ్పీటీసీ ధర్మాన కృష్ణచైతన్య కోరారు. నరసన్నపేటలో మంగళవారం జాబ్ మేళాకు సంబంధించి బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కృష్ణచైతన్య మాట్లాడుతూ నిరుద్యోగులకు ప్రభుత్వం అండగా ఉంటుందని, ఇటువంటి జాబ్ మేళాలు వినియోగించుకోవాలన్నారు. పలు కంపెనీల హెచ్‌ఆర్‌లు జాబ్ మేళాకు రానున్నారని తెలిపారు. ఆన్‌లైన్లో పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. స్కిల్ డవలప్‌మెంట్ మేనేజర్ టీబీ సాయి శ్రీనివాస్, హెచ్‌ఆర్‌ఎం ఐఎస్ నందిగాం శ్రీనివాస్, ఢిల్లీశ్వరరావు ఉన్నారు.